వెలుతురు ఖడ్గం

హైకూ

డా. శోభన్ బాబు బొలుగాని

VELUTURU KHADGAM
Haikoo Poetry in Telugu By
Dr. SHOBHANBABU BOLUGANI

10 December, 2024

ISBN : 978-93-341-9054-0

e-book released by

Dr.SHOBHANBABU BOLUGANI
S/O PITCHAIAH BOLUGANI
Peddamupparam
Danthalapalle
Mahabubabad
Telangana State,India
506324

bsb271@gmail.com
Mobile: +919701181271

వెలుతురు ఖడ్గం
నిద్ర రాకుంది
బయటి రొదలతో
ఫ్యాన్ వేశాను 1

ఉపమానాలు
చక్కని కవితకు
కొలమానాలు 2

సామాజికత
చేసిన పాపమేంటో
హైకూ గిట్టదు 3

వస్తువేమిటి
రాయడానికిక్కడ
పస్తులు తప్ప 4

వెలుతురు ఖడ్గం

యరత లేంటి
భజసల వైరులు
బడాయిజమై 5

జీవితమందు
పట్టు విడుపులను
శ్లేషగా మార్చు 6

ప్రకృతి తప్ప
వేరే ధ్యాస లేదుగా
హైకూ తల్లికి 7

వేరుకున్నాను
చిన్నప్పుడు పరిగె
పదాలిప్పుడు 8

వెలుతురు ఖడ్గం

ఆయా వాదాలు
అద్వైత మహా వృక్ష
ఫల పుష్పాలు 9

ఖరారౌ తుంది
ఊహల ఉరి శిక్ష
కమ్మ లేకుంటే 10

మేఘ మిచ్చెను
చినుకుల పుష్పాలు
భూమి పూజకై 11

గగన వృక్షం
అరుదైన ఫలాలు
అందించు రోజూ 12

వెలుతురు ఖడ్గం
నెమరేస్తుంది
గతజన్మ స్మృతులు
కవితాగర్భం 13

పక్కన భార్య
వాట్సాప్ చెక్ చేస్తే
పక్కలో బల్లెం 14

క రెంటు లేదు
గడియారపు ముల్లు
ధ్యాన మైనది 15

భయ పడను
అమ్మ కొంగు వెనుక
దాక్కున్నానుగా 16

వెలుతురు ఖడ్గం

సిన్మా కతలు
నీతి లేని బూతులు
చౌడప్ప దుఃఖం 17

మార్కుల కుస్తీ
బ్యాగుల వ్యాయామం
బాల వీరులు 18

'త'ను మింగేసి
కవిత్వ మవుతుంది
కవి తత్వం 19

పిల్లల కిద్దాం
వారసత్వ సంపద
సత్వ సంపద 20

వెలుతురు ఖడ్గం
కారమౌతుంది
అహంకారమెప్పుడూ
నేనే గొప్పంటే 21

ఇక్కడ కూడా
నిదానమే ప్రధానం
హైకూ తాబేలు 22

సిద్ధిస్తుంది
జపనీస్ కవిత
జపమైతేనే 23

తప్ప దెప్పుడు
ప్రకృతి కవితకు
పట్టాభిషేకం 24

వెలుతురు ఖడ్గం

ప్రకృతి నుండి
నేర్చుకోవాల్సిందెంతో
అందుకో హైకూ ? 25

కవిత కొంత
సమాజ దుస్థితికి
పే రడీ కదా ! 26

ఆరా తీయకు
ఆయా జనుల గూర్చి
ఆరాను చూడు 27

ధ్యానం, ధారణ
దాటితేనే కవిత్వం
సమాధి గుణం 28

వెలుతురు ఖడ్గం
కూస్తూనే వుంది
మేలుకొనే వరకు
హైకూ కోడి 29

విస్మ రించకు
కవితలతో పని
కవి తోపని 30

నేర్చుకుంటున్నా
సిగరెట్టు కాల్చడం
ఆరోగ్యం కూడా 31

గమ్యం చేరని
పరుగు లెందుకను ?
కుందేలు నిద్ర 32

వెలుతురు ఖడ్గం

సూర్య చంద్రులు
గగన వృక్షానికి
పూచిన పండ్లు 33

హ్రీం, రహీమ్?
పరమాత్మ ఒక్కడే
మత మేదైన 34

కనిపిస్తాడు
సుషుమ్నా స్మశానంలో
లయకారుడు 35

నేను వున్నాను
అని మర్చి పోవద్దు
ఆత్మ బంధువు 36

వెలుతురు ఖడ్గం

సగం జీవితం
సంక నాకిపోయింది
సినీ మాయతో 37

బాగా తెలుసు
రాజకీయేంద్రులకు
కుర్చీ విలువ 38

చేరే దెపుడో
కుండలిని బస్సెక్కి
ఏడు కొండలు 39

పని చేస్తోంది
దేహపు కర్మాగారం
బాస్ ఎవరో ! 40

వెలుతురు ఖడ్గం

ప్రాణాలివ్వడం
ప్రాణాలను తియ్యడం
ప్రేమకే చెల్లు 41

ఎందుకొచ్చిందో ?
మెదడు లోపలకు
చంద్రుని మచ్చ 42

ఎలా మోస్తుందో !
భావాల గుట్టలను
కాగితం ముక్క 43

చాలా మంచోడు
ఎవరేది చెప్పినా
తలూపువాడు 44

వెలుతురు ఖడ్గం

కవిత్వంలోనే
కలుషితం కాలేదు
పంచ భూతాలు 45

జ్యోతిర్వేదమై
ఆడుతూ ఆడిస్తాయి
గ్రహ గోళాలు 46

గ్రహ గోళాలు
హద్దు మీరడం లేదు
క్రమశిక్షణ 47

ఎంతటి వేడో
మత్తెక్కించే మందు రమ్,
మణిపూర రం 48

వెలుతురు ఖడ్గం
వద్దంటున్నది
సంకుచిత స్వభావం
బావిలో కప్ప 49

హైకూ రాయాలా !
ఏడు మాత్రల లయ
లయమవ్వాలి 50

ఎక్కువయ్యా రు
వ్యాక్సిన్ బాధితులు
కరోనా కంటే 51

వాసనా త్రయం
వదులుకున్న యోగి
బావిలో కప్ప 52

వెలుతురు ఖడ్గం

పంచ భూతాలు
పంచేంద్రియాల మధ్య
హైకూ జీవితం 53

తప్పు చేశాను
పుట్ట లేదనుకుంటా
నాన్న వేదాంతి 54

భావన తోటే
భవిష్యత్తు వుంటుంది
బ్రతుకుంటుంది 55

శిల ఏదైనా
చెక్కడం మొదలెట్టు
శిల్పమైతది 56

వెలుతురు ఖడ్గం

హైకూ రాస్తావా ?
మధ్య పాదాల పేచీ
పెద్ద సవాల్ 57

ఒక మాదిరి
ప్రశ్నోత్తర వ్యాఖ్యానం
హైకూ కవిత 58

అలంకారాలు
అద్వైత నిలయాలు
రూపకం సాక్షి 59

శ్రద్ధగా విను
ప్రకృతిలో ఓంకారం
శుకుడి దయ 60

వెలుతురు ఖడ్గం

వాడ వాడలా
వాక్ సిన్ బాధితులు
వాడలా బుర్ర 61

ఊహలు తప్ప
సామెతల జాడలు
కానరావీడ 62

ఆలోచనల
తలలు నరికే
కత్తిరా ధ్యానం 63

వజ్రంతో వజ్రం
కోయబడుతుంది
జాతి విరోధం 64

వెలుతురు ఖడ్గం

సమయమొస్తే
నీతులు వల్లించుదాం
పాటించకుండా 65

నవ్వుతున్నాను
నీ ఏడుపును చూసి
నేను మాయను 66

ఏడుస్తున్నాను
నీ నవ్వును చూసి
నేను మనిషి 67

విద్యార్థులకు
సహజ సిద్ధమే గా
A+ లోచనలు 68

వెలుతురు ఖడ్గం

జీవుడి యుద్ధం
దేహమనెడి చెట్టు
చాటున దాగి 69

కత్తిలా వుంది
అమ్మాయి కాదు, చుట్టూ
కలది, ఆరా 70

ఖడ్గ మెందుకు
దేవతల చేతిలో ?
వెల్గు సంకేతం 71

ప్రయత్నించుదాం
లయ తప్పే హైకూలు
నానీలు చేద్దాం 72

వెలుతురు ఖడ్గం

కరుగుతాయి
రాళ్ళ వంటి రోగాలు
సంగీతానికి 73

చూసేదెపుడో
దేహ విగ్రహం లోన
నిశ్చల తత్వం 74

రాయడం కష్టం
చూడ్డానికి సులువు
హైకూ కతలు 75

ప్రతి పనిలో
పరధ్యాన మెందుకు ?
పరా కొరకు 76

వెలుతురు ఖడ్గం

సూర్యుడి బుద్ధి
సమక్షంలో పెరుగు
జ్ఞానపు మొక్క 77

జ్ఞానము మొక్క
మహా వృక్ష మవగా
సూర్యుడు బుద్ధి 78

నాకు శత్రువు
నల్లులకు మిత్రుడు
నవారు మంచం 79

చిన్న గదిని
డబుల్ కాట్ బెడ్
కబ్జా చేసింది 80

వెలుతురు ఖడ్గం

ఎన్ని పాదాలు
అవసర మౌతాయో
సన్మార్గానికి 81

ఆనందించుదాం
తల తోటి పృధ్వీరాజ్
హైకూ క్లబ్‌లో 82

ఊహారణ్యంలో
గుంటనక్కల వేట
చచ్చేదెవరో 83

తేనెల తెట్టు
పక్షి రాయబారాలు
ప్రబంధం పట్టు 84

వెలుతురు ఖడ్గం

శ్లేషల గుడ్లు
పొదుగుతాయో లేదో
హైకూ పక్షులు 85

వెతల కంపు
కవితల తాలింపు
చూడగా సొంపు 86

నాస్తికులకు
బూతు పుస్తకాలాట
దేవాలయాలు 87

గంట మోగింది
శబ్దం వెంట ప్రయాణం
సాగడానికి 88

వెలుతురు ఖడ్గం

చీటికి మాటికి
కోపతాపాల జ్వాల
భార్య కౌ గిలి 89

రక్షిస్తున్నది
వెలుతురు ఖడ్గమై
ఆరాలయాత్మ 90

మస్తకం నిండా
తరగని గనులు
ఆలోచనలు 91

పేదలకిద్దాం
కూడు గూడు గుడ్డలు
ఇంకేమి వద్దు 92

వెలుతురు ఖడ్గం

కవితా ధనం
పెట్టుబడి పెడితే
మంచి రాబడి 93

ఆ రాధిస్తున్నా
సరస్వతి వాహనం
హంస సోహం 94

అమ్మనయ్యాను
భుజం ఒడిలో ఆమె
నిద్ర పోతుంది 95

కవికే తెల్సు
పదాల బిడ్డలకు
పాలు పంచడం 96

వెలుతురు ఖడ్గం

దువ్వుతున్నాడు
భూమి పైరు కురులు
తల్లిలా రైతు 97

కాన రావట్లే
ఆక్యుప్రెషర్ దోస్త్
నులక మంచం 98

కలహాలలో
పలు కుల బిడ్డలు
జోల పాటౌతా 99

వాడుతున్నాను
గాయం మానడానికి
గేయం మాత్రలు 100

వెలుతురు ఖడ్గం

విమర్శ కుడా !
తెలియని రంగంలో
నోరు పెట్టకు 101

చిక్కడం ఖాయం
పథకాల వలలో
ఓట్ల చేపలు 102

అత్యాచారాలు
నిత్యాచారాలయ్యాయి
పెంపక లోపం 103

భ్రమిస్తున్నది
అహంకారం చుట్టూరా
భూమిలా మది 104

వెలుతురు ఖడ్గం

పంచ భూతాలు
కృతికి ప్రకృతికి
కల్పవృక్షాలు 105

చెత్త నాయాలా
అని తిట్టుట, చాలా
చెత్త సంస్కారం 106

వాక్యమే కావ్యం
ఆత్మగా ధ్వని వుంటూ
రసమే సారం 107

ఆక్రమించాడా !
మూడు శరీరాలను
వామనమూర్తి 108



కవి పరిచయం

పూర్తి పేరు : శోభన్‌బాబు బొలుగాని

జన్మస్థలం : పెద్దముప్పారం గ్రామం,
దంతాలపల్లి మండలం,
మహబూబాబాద్ జిల్లా.

తల్లిదండ్రులు : శ్రీమతి అనసూర్య,
కీ.శే. శ్రీ పిచ్చయ్య

చదువు : హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి M.A.(2011-13),
M.Phil.(2014), Ph.D.(2020)

వృత్తి : తెలుగు లెక్చరర్ (డిగ్రీ)

పరిశోధన : *సుధాకర కవితాజ్యోత్స్న- ఒక పరిశీలన*
(M.Phil.Thesis.అముద్రితం)
నల్లదీగ శ్రీనివాసాచార్యుల కట్టబ్రహ్మన చరిత్ర-కావ్యానుశీలన
(Ph.D.Thesis.అముద్రితం)

కవిత్వం : త్వరలో పుస్తక రూపంలో రానున్న రచనలు

1. *ఒక నేను - ఒక తను* (వచన కవితలు)
2. *ఆశల దారాలు* (వచన కవితలు)
3. క్లుప్తంగానీకాలం (నానీలు)
4. *శోభి కూనలమ్మ పదాలు*